క్లుప్తంగా

నేడు అల్లాడుపల్లెలో ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరం

చాపాడు : మండలంలోని అల్లాడుపల్లె గ్రామం లో బుధవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల వైద్యాధికారి రాజేష్ కుమార్ తెలిపారు. గ్రామంలో ఉదయం 9.30 గంటలకు సాయంత్రం 4 గంటలకు నిర్వహిం చే వైద్య శిబిరంలో అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేస్తామని, ఇదే క్రమంలో ఇళ్లలో ఉండే దీర్ఘకాలిక రోగులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తామని వైద్యాధికారి తెలిపారు.

ప్రభాకర్‌కు ఆంధ్రరత్నం అవార్డు

కడప కల్చరల్ : జిల్లాకు చెందిన డాక్టర్ ప్రభా కర్ ఆంధ్రరత్నం అవార్డుకు ఎంపికయ్యారు. ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి ఓఎస్డీగా ఉన్న ప్రభాకర్‌కు విశాఖపట్టణానికి చెందిన అంతర్జా తీయ తెలుగు సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యం లో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాల యంలో ఈ అవార్డును అందజేయనున్నారు. అంతర్జాతీయ తెలుగు సాంస్కృతిక మహో త్సవం–2023 పేరిట నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమంలో ఆయనకు ఈ అవార్డును ఈనెల 24న అందజేయనున్నారు. ప్రొద్దుటూ రుకు చెందిన ఈయన పలు రచనలు చేశారు.

దుస్తులు పంపిణీ



దుస్తులు అందిస్తున్న ఖాజా, మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి

ప్రొద్దుటూరు : రంజాన్ మాసాన్ని పురస్కరిం చుకుని 34వ వార్డు వైఎస్సార్‌సీపీ మైనారిటీ నాయకుడు మేస్త్రి ఖాజా ఆధ్వర్యంలో మంగళ వారం వార్డు వలంటీర్లకు, సచివాలయ ఉద్యోగులకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమానికి మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో వార్డు కౌన్సి లర్ పోసా వరలక్ష్మీ భాస్కర్, కన్వీనర్లు గజ్జల కళావతి, అక్రమ్, 12వ వార్డు ఇన్‌చార్జి హనీఫ్, గుమ్మళ్ల పద్మావతి, పార్వతి పాల్గొన్నారు.

విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యత



జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో నాయకులు

ప్రొద్దుటూరు : విద్య, వైద్య రంగాలకు వైఎ స్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇచ్చిందని గోపవరం మాజీ సర్పంచ్ కె.దేవీప్రసాద రెడ్డి పేర్కొన్నారు. మూడో సచివాలయం పరిధిలోని భగత్ సింగ్ కాలనీలో మంగళవారం 'జగనన్నే మా భవి ష్యత్తు' కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్య క్రమంలో ఎంపీటీసీ ఓబయ్య యాదవ్, సచివా లయ కన్వీనర్ సిద్దయ్య, వార్డు మెంబర్ మధు, వైఎస్సార్‌సీపీ నాయకులు కొండన్న, ఆదిరెడ్డి, షాహీన్ పాల్గొన్నారు.

కత్తెర పురుగుపై అవగాహన

మైదుకూరు : మండలంలోని ఓబులాపురంలో మంగళవారం మొక్కజొన్న పంటను ఆశించే కత్తెర పురుగు నివారణపై వనిపెంట కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు రైతులకు అవగా హన కల్పించారు. ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ ఫిరోజ్ హుస్సేన్ ఆధ్వర్యంలో మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణ – యాజమాన్య విధానాల గురించి రైతులకు వివరించారు. కేవీకే అధిపతి, శాస్త్రవేత్త డాక్టర్ శ్రీవిద్యారాణి పంట దిగుబడి, నిర్వహణ ఖర్చుల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. కేవీకే శాస్త్రవే త్తలు డాక్టర్ ఎం.హర్షిత, డాక్టర్ బీఎస్ కాం తిశ్రీ, రైతు సహకార, అభివృద్ధి సంఘం అధ్య క్షుడు బాల నరసింహారెడ్డి పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల ధర్నా

ప్రొద్దుటూరు : స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద మంగళవారం ఏపీ మున్సిపల్ ఎంప్లా యీస్ యూనియన్ (సీఐటీయూ) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా చేశారు. కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, మార్చి నెల వేతనం కార్మికుల అకౌంట్లలో వేయాలని, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ మున్సిపల్ కార్మికు లందరినీ పర్మినెంట్ చేయాలని నాయకులు కోరారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ వెం కటరమణయ్యకు వినతి పత్రం సమర్పిం చారు. కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు చంటి తోపాటు యూనియన్ నాయకులు రవికు మార్, రవణమ్మ, గురమ్మ, నీతమ్మ, రమాదేవి, అన్నపూర్ణ, ప్రమీలమ్మ పాల్గొన్నారు.

కానపల్లెలో వైద్య శిబిరం

ప్రొద్దుటూరు : మండలంలోని కానపల్లె గ్రామంలో మంగళవారం వాగ్దేవి ఇంజినీరింగ్ కాలేజీ ఎన్ఎస్ఎస్ యూనిట్, జేవీవీ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో ఆర్థో డాక్టర్ వీవీ శివారెడ్డి, డెంటల్ డాక్టర్ చక్రధర్ పాల్గొని వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్‌డీ గోవర్దన, ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆఫీసర్లు రామాంజనేయరెడ్డి, నరసింహా స్వామి, జేవీవీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తవ్వా సురేష్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ యూనిట్ వలంటీర్లు పాల్గొన్నారు.

బడుగుల ఆశాజ్యోతి పూలే



జ్యోతీరావు పూలే విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి



ఖాజీపేట: పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న నాయకులు



బద్వేలు అర్బన్: పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బీసీ సంఘాల నాయకులు

ప్రొద్దుటూరు : సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం మహాత్మా జ్యోతిరావు పూలే కృషి చేశారని మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు తెలిపారు. పూలే జయంతిని పురస్కరిం చుకుని స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి బీసీ నేతలతో కలసి మంగళవారం మున్సిపల్ చైర్‌పర్సన్ పూలమాల వేసి నివాళి అర్పిం చారు. కార్యక్రమంలో కౌన్సిలర్ చింపిరి అనిల్‌కు మార్, వైఎస్సార్‌సీపీ నాయకులు అంజి, మాజీ కౌన్సిలర్ శివకుమార్ యాదవ్, టౌన్ బ్యాంకు డైరె క్టర్ గోదెన గంగాధర్, బలిమిడి చిన్న రాజు, వార్డు సచివాలయాల ఇన్‌చార్జి పోసా భాస్కర్, బండారు సుబ్రహ్మణ్యం, నాగభూషణం పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో..

సీపీఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతి రావు పూల జయంతి సందర్భంగా మైదుకూరు రోడ్డులో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. సీపీఐ ఏరియా కార్యదర్శి పి.సు బ్బరాయుడు, సహాయ కార్యదర్శి షరీఫ్, సభ్యులు మచ్చా శ్రీను, యేసోబ్, ప్రతాప్, సుధాకర్, బాషా, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు కల్చరల్ : మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా బీసీ సమాఖ్య అధ్యక్షుడు డాక్టర్ సోమా లక్ష్మినరసయ్య జ్యోతిరావు పూలే విగ్ర హానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి జ్యోతిరావు పూలే కృషి చేశారని ఆయన కొనియాడారు. బీసీ సమాఖ్య సహా అధ్యక్షుడు సందు శివనారాయణ, కార్యదర్శి రమణ రాజు, కోశాధికారి వెంకటకృష్ణ, ఉపాధ్యక్షుడు దేవా నంద్, రాజశేఖర్, జయప్రకాశ్, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు. బీసీ ప్రజా చైతన్య సమాఖ్య ఆధ్వర్యం లో పుట్టపర్తి సర్కిల్ వద్ద నుంచి ర్యాలీగా మైదు కూరు రోడ్డులోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్దకు వెళ్లారు. కార్యక్రమంలో సమాఖ్య నాయకులు బొర్రా రామాంజనేయులు, మార్కం డేయ, పుల్లయ్య, సంటెన్న, లక్ష్మీనారాయణ, మల్లేల భాస్కర్, కుతుబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఖాజీపేటలో..

ఖాజీపేట : మహాత్మ జ్యోతీరావ్ పూలే జీవితం అంద రికీ ఆదర్శనీయం అని బీసీ నాయకుడు, వైఎస్సార్ సీపీ అధికార ప్రతినిధి దస్తగిరిబాబు అన్నారు. ఖాజీపేటలో పూలే 196 జయంతిని పురస్కరిం చుకుని బస్టాండ్ నుంచి షాదీఖానా వరకు ఊరేగిం పుగా వెళ్లారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా సమానత్వం కోసం పోరాడిన మహనీయుడన్నారు. నేటి సమాజంలో ఆయన జీవితం ఆదర్శంగా నిలి చిందన్నారు. ఈ కార్యక్రమంలో పత్తూరు మాజీ సర్పంచ్ పిచ్చినాయుడు, వైఎస్సార్‌సీపీ మైనార్టీ నాయకుడు బనగానిపల్లె మహబూబ్‌బాషా, వెంకటే ష, ఎమ్మార్పీఎస్ నాయకుడు జయరాజ్, మాలమ హనాడు నాయకుడు కమ్మ నరసింహులుతో పాటు పలువురు పాల్గొన్నారు.

సామాజిక విప్లవమూర్తి జ్యోతిరావుపూలే

బద్వేలు అర్బన్ : సమాజంలో మార్పు కోసం కృషి చేసిన సామాజిక విప్లవమూర్తి మహాత్మా జ్యోతిరావు పూలే అని మున్సిపల్ వైస్‌చైర్మన్ గోపాలస్వామి, పూలే ఆశయసాధన సమితి చైర్మన్ బి.గురుమూర్తిలు పేర్కొన్నారు. పూలే జయంతిని పురస్కరించుకుని పూలే ఆశయ సాధన సమితి, ప్రజాసంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక సిద్దవటం రోడ్డులోని పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పూలే విద్య, ఉద్యోగ, రాజకీయ రం గాల్లో బీసీల రిజర్వేషన్ కోసం పాటుపడిన దార్శని కుడు అని కొనియాడారు. భారతదేశంలో మొట్ట మొదటగా మహాత్మ అనే బిరుదు పొంది బ్రిటీషువా రితో సన్మానింపబడిన గొప్ప వ్యక్తి పూలే అని అన్నారు. అనంతరం వివిధ రంగాల్లో సామాజిక సేవ చేస్తున్న వారిని సన్మానించారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ డాక్టర్ హెచ్.వెంకటసుబ్బయ్య, గోపవరం ఎంఈఓ చెన్నయ్య, పూలే విగ్రహ నిర్మాణ కమిటీ వైస్‌చైర్మన్ వజ్రాలవెంకటస్వామి, బీసీ నాయ కుడు అనిల్‌కుమార్‌రాజు, టి.రత్నం, మున్సిపల్ మాజీ చైర్మన్ డాక్టర్ బి.మునెయ్య, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ అధికారప్రతినిధి వెంకటేశ్వర్లు, బీసీ చైతన్య సమితి రమణ, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు విజయకుమార్, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెం బర్ నారాయణ పాల్గొన్నారు.

భవిష్యత్ తరాలకు స్ఫూర్తి ప్రదాత పూలే

గోపవరం : భవిష్యత్ తరాలకు స్ఫూర్తి ప్రదాత మహాత్మ జ్యోతిరావుపూలే అని ఎమ్మెల్యే డాక్టర్ సుధ పేర్కొన్నారు. మండలంలోని ఎస్.రామాపురం అం గన్వాడీ కేంద్రంలో పూలే 197వ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతి థిగా పాల్గొన్నారు. జ్యోతిరావుపూలే చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో అధ్యక్షుడు వేణుగోపా ల్‌రెడ్డి, మండల కన్వీనర్ మల్లికార్జునరెడ్డి, సచి వాలయ కన్వీనర్ పుల్లయ్య, సర్పంచ్ నాగేంద్ర, ఎం పీడీఓ హరినారాయణ, ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

గజ వాహనంపై ముక్తి రామలింగేశ్వరుడు



గంగాగౌరి సమేత ముక్తిరామలింగేశ్వరుడు

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక రామేశ్వరంలోని ముక్తి రామలింగేశ్వరస్వామి ఆలయంలో స్వామి వారి బ్రహ్మోత్సవాలు వేడుకగా జరుగుతున్నాయి. మంగళ వారం ఉదయం సైకతలింగానికి, రాజరాజేశ్వరిదేవి అమ్మవారికి విశేష అభిషేకాలు, అర్చన లు చేసి అలం కరించారు. గణపతి, నవగ్రహ, చండీ హోమాలను నిర్వహించి పూర్ణాహుతి సమర్పించారు. రాత్రి మహి ళలు సామూహికంగా కుంకుమార్చ న ఆచరించారు. అనంతరం గజవాహనంపై గంగా గౌరి సమేత ముక్తి రామలింగేశ్వరస్వామి ఉత్సవ మూర్తులను శివనామ స్మరణల మధ్య ఊరేగించారు. బుధవారం ఉదయం 9 గంటలకు గంగాగౌరి సమేత ముక్తిరామలింగేశ్వ రస్వామి రథోత్సవం కేరళ డ్రమ్స్, నరసరావుపేట తప్పెట్లు, చెక్క భజనతో ఘనంగా నిర్వహించారు. భక్తులు పాల్గొనాలని ధర్మకర్త మండలి సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు.

ప్రతి ఇంటిని సందర్శించాలి



మాట్లాడుతున్న జేసీఎస్ రాష్ట్ర కోఆర్డినేటర్ చల్లా మధుసూదన్‌రెడ్డి

ప్రొద్దుటూరు : జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం లో సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలం టీర్లతో కలసి ప్రతి ఇంటికి వెళ్లాలని జోన్–5 జేసీఎస్ రాష్ట్ర కో–ఆర్డినేటర్ చల్లా మధుసూదన్‌రెడ్డి తెలి పారు. జిల్లా పర్యటనలో భాగంగా ఆయన మంగళ వారం ప్రొద్దుటూరుకు వచ్చి సచివాలయ కన్వీన ర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే రాచమల్లు శివప్ర సాద రెడ్డి ప్రోత్సాహంతో పార్టీ కార్యక్రమాలను చక్కగా నిర్వహిస్తున్నారని తెలిపారు. వైఎస్సార్ కాం గ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. జగనన్నే మన భవిష్యత్తు కార్యక్రమంపై ఆయన దిశా నిర్దేశం చేశారు. ప్రొద్దుటూరు నియోజకవర్గ జేసీఎస్ ఇన్ చార్జిలు కల్లూరు నాగేంద్రారెడ్డి, కాకర్ల నాగశేషారెడ్డి, వెలవలి రాజశేఖర్‌రెడ్డి, పోసా భాస్కర్, వైఎస్సా ర్‌సీపీ రాష్ట్రఅదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, మాజీ కౌన్సిలర్ శౌరి సుభాష్‌రెడ్డి పాల్గొన్నారు.

నేటి లేగదూడలే రేపటి పాడిపశువులు




విజేతలకు బహుమతులను అందిస్తున్న దృశ్యం

బి.కోడూరు : నేటి లేగదూడలే రేపటి పాడిపశువులు అని జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఉప సంచాలకులు డాక్టర్ ఎం.బి.రమేష్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని పెద్దుళ్లపల్లె గ్రామంలో జిల్లా పశుగ ణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో లేగదూడల ప్రదర్శన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ల సూచనలు పాటిస్తూ దూడల పోషణ ఆరోగ్యంగా చేసుకుంటూ ప్రధాన ఆదాయ వనరుగా పాడిని పెంపొందించుకోవాలని రైతులకు తెలిపారు. ఈ పోటీల్లో మంచి ముర్రాజాతి లక్షణాలు గల పెయ్యదూడలను ఎన్నుకుని వారికి మాజీ జెడ్పీటీసీ రామకృష్ణారెడ్డితో కలిసి బహు మతులు ప్రదానం చేశారు. ఈ ప్రదర్శనలో పాల్గొన్న దూడలకు నట్టల నివారణ మందు, అలర్జీ సూదులు వేశారు. పోటీల్లో మొదటి బహుమతిని సొదరిరామసుబ్బారెడ్డి, రెండవ బహుమతిని విశ్వ నాథరెడ్డి, మూడవ బహుమతిని సొదరిసుబ్బారెడ్డి లకు అందజేశారు. కార్యక్రమంలో ప్రభలవీడు పశు వైద్యాధికారి డాక్టర్ ఎం.లక్ష్మీనరసయ్య, డాక్టర్ శివ రామిరెడ్డి, డాక్టర్ చిరంజీవి, డాక్టర్ నిత్యానంద్, సర్పంచ్ పీరయ్య పాల్గొన్నారు.

పోరుమామిళ్లలో ఉపాధి పనులు భేష్

పోరుమామిళ్ల: పోరుమామిళ్ల మండలం ఉపాధి పనుల్లో మెరుగ్గా ఉందని, చెడ్డపేరు రాకుండా సాను కూలంగా పనులు చేసి మంచిపేరు తెచ్చుకోవాలని అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ ఖాదర్‌బాషా, ఏపీడీ శ్రీనివా సరావు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మండల కార్యాలయ ఆవరణలో ఉపాధి పనులపై నిర్వహిం చిన సోషల్ ఆడిట్‌లో ఆయన మాట్లాడారు. మండలం లో 2021–2022 ఆర్థిక సంవత్సరంలో జరిగిన 17 కోట్ల 53 లక్షల రూపాయల పనులపై ఈనెల 9 వరకు గ్రామాల్లో సామాజిక తనిఖీ జరిగింది. దీనిపై తనిఖీ బృందాలు ఇచ్చిన నివేదికలపై మంగళవారం జరిగిన ఆడిట్‌లో పని ప్రదేశంలో నేమ్ బోర్డులు పెట్టకుండా బిల్లులు చేశారని రూ. 4.12 లక్షలకు రికవరీ పెట్టారు. అలాగే చిన్న యరసాల, అక్కలరెడ్డిపల్లె, పోరుమామిళ్ల పంచాయతీల్లో మస్టర్లల్లో ఎక్కువ పేరు రాశారని రూ. 14 వేలు రికవరీ పెట్టారు. అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ ఖాదర్‌బాష మాట్లాడుతూ ఉపాధి పనుల్లో కొత్త మార్పులు చోటు చేసుకున్నాయని, అందుకు అనుగు ణంగా అందరూ మారాలన్నారు. పోరుమామిళ్ల మం డలంలో 6500 మంది కూలీలను టార్గెట్‌గా నిర్ణయిం చారని.. దీన్ని పెంచాలన్నారు. సభలో డివిజనల్ విజి లెన్స్ ఆఫీసర్ యోగాంజనేయరెడ్డి, ఏపీడీ శ్రీనివాస రావు, ఎంపీడీఓ నూర్జహాన్, ఎస్సార్పీ సుబ్బారావు, ఉపాధి హామీ, సోషల్ ఆడిట్ సిబ్బంది పాల్గొన్నారు.

మధ్యాహ్నం.. నిర్మానుష్యం



చాపాడు వద్ద నిర్మానుష్యంగా మారిన మైదుకూరు-ప్రొద్దుటూరు రహదారి

చాపాడు : గత వారం రోజులుగా భానుడు భగభగలా డుతున్నాడు. దీంతో ఎండల దాటికి ఉక్కపోత ఎక్కువై ప్రజలు అల్లాడిపోతున్నారు. మండల పరిసరాల్లో ఉం డే వంకలు, చెరువులు, కాలువలు, నదిలో నీరు తగ్గి పోవటంతో ఎండల తీవ్రత ఎక్కువైనట్లు ప్రజలు భావి స్తున్నారు. మధ్యాహ్నం 12 గంటలకే అధిక ఎండలు కాస్తుండటంతో ప్రజలు రోడ్లపై తిరగాలంటేనే బెంబెలె త్తిపోతున్నారు. ఈ క్రమంలో ప్రజలు ఎండ వేడిమికి బయటికి రాకపోవడంతో మైదుకూరు – ప్రొద్దుటూరు జాతీయ రహదారిలోని చాపాడు వద్ద మంగళవారం రోడ్లు నిర్మానుష్యంగా మారాయి.

ఉచిత నైపుణ్య శిక్షణ

కడప కోటిరెడ్డిసర్కిల్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో డీడీయూ జీకేవై పథకం ద్వారా ఎస్ఈ ఈడీఏపీ సౌజన్యంతో కడప, కర్నూలు, అనంతపు రం, ప్రకాశం జిల్లాలోని గ్రామీణ నిరుద్యోగ యువతకు కంప్యూటర్ హార్డ్‌వేర్, ఎమర్జెన్సీ మెడికల్ టెక్నిషియన్, జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నట్లు నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ సంస్థ రీజినల్ కో ఆర్డినేటర్ సుబ్బరామిరెడ్డి ఒక ప్రక టనలో తెలిపారు. శిక్షణతోపాటు కంప్యూటర్‌బే సిక్స్, స్పోకన్ ఇంగ్లీషు, కమ్యూనికేషన్ స్కిల్స్‌లో శిక్షణ ఇస్తామన్నారు. శిక్షణ కాలంలో ఉచిత వసతి, భోజన సౌకర్యం కల్పిస్తామని, కేంద్రప్రభుత్వం జారీ చేసే సర్టిఫికెట్ అందజేస్తామన్నారు. అడ్మిష న్‌కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు 7013665112, 9059160549 నెంబ ర్లలో సంప్రదించాలని సూచించారు.

నేడు విద్యుత్ ఉపకేంద్రం ప్రారంభం

కలసపాడు : మండలంలోని బ్రాహ్మణపల్లె వద్ద 33/11 కె.వి. విద్యుత్ ఉపకేంద్రాన్ని బుధవారం ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ ప్రారంభించనున్నట్లు వైఎస్సార్‌సీపీ నాయకులు అంకనగురివిరెడ్డి, సూదారామకృష్ణారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో విద్యుత్ అధికారులు పాల్గొంటార ని, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

చెరకు పంట పరిశీలన




కాలిపోయిన చెరకు పంటను పరిశీలిస్తున్న దృశ్యం

మైదుకూరు : మండలం లోని ఆదిరెడ్డిపల్లెలో నిప్పంటుకొని కాలిపో యిన చెరకు పంటను మంగళవారం ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి, వ్యవసాయ శాఖ ప్రభుత్వ సలహాదారుడు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి పరిశీలించారు. ఆదిరెడ్డిపల్లెకు చెందిన రైతు శెట్టి లక్ష్మినారాయణ సాగు చేసిన 1.40 ఎకరాల్లోని చెరకు పంట సోమవారం అగ్నికి ఆహుతైన విషయం తెలిసిం దే. కాలిపోయిన పంటను పరిశీలించిన అనంతరం వారు బాధిత రైతుతో మాట్లాడారు. ఈ క్రాప్ చేయించుకున్నారా అని అడిగారు. ప్రభుత్వం నుంచి పరిహారం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. పంటను పరిశీలించిన వారిలో తహసీల్దార్ అనురాధ, ఏఓ లక్ష్మిప్రసన్న, ఆర్ఐ రోహిత్, వైఎస్సార్‌సీపీ నాయకులున్నారు.

బాధిత రైతుకు ఆర్థికసాయం

మైదుకూరు : మండలంలోని ఆదిరెడ్డిపల్లెలో చెరకు పంట కాలిపోయిన సంఘ టనలో బాధిత రైతు లక్ష్మినారాయణకు బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి మాచనూరు సుబ్బరాయుడు రూ. 20వేలు ఆర్థిక సహాయం అందించారు. మంగళవారం సాయంత్రం కాలిపోయిన పంటను సుబ్బరాయుడు పరిశీలిం చారు. బీజేపీ నాయకులు ఆర్.రామకృష్ణ, దేవేంద్ర, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాక్షన్ వల్ల జీవితాలు నాశనం



ప్రసంగిస్తున్న సీఐ యుగంధర్

రాజుపాళెం : ఫ్యాక్షన్ జోలికి ఎవరూ వెళ్లవద్ద ని, దాని వల్ల జీవితాలు నాశనం అవుతాయే తప్ప బాగుపడిన దాఖ లాలు లేవని ప్రొద్దు టూరు రూరల్ ఇన్‌చార్జి సీఐ యుగంధర్ అన్నారు. మండలం లోని కొర్రపాడు గ్రామంలో మంగళవారం రాత్రి మేలు కొలుపులో భాగంగా ఫ్యాక్షన్ వల్ల జరిగే అనర్థాలు, రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాల గురించి పోలీసు కళాజాత బృందం నాటిక రూపంలో గ్రామస్తులకు అవగాహన కల్పిం చారు. ఎస్ఐ రాజగోపాల్ మాట్లాడారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని సూచించారు.

పండ్లు పంపిణీ

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక మక్కా మసీదు వద్ద ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లిం సోదరులకు ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వన్‌టౌన్ ఎస్ఐ మొహిద్దీన్ పండ్లు పంపిణీ చేశారు. కౌన్సిలర్ కమాల్ బాషా, సంస్థ అధ్యక్షుడు సత్యనారాయణ, మాధవ, కుమారస్వామి పాల్గొన్నారు.

ఇంటింటికి సంక్షేమ ఫలాలు



పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

మైదుకూరు : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న నవరత్నాల పథకాల ద్వారా సంక్షేమ ఫలాలు రాష్ట్రంలోని ఇంటింటికి అందుతున్నాయని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి అన్నారు. మంగళవారం మండ లంలోని అన్నలూరు పంచాయతీ గల్లావాండ్లపల్లె, సోమయాజులపల్లె గ్రామాల్లో ఎమ్మెల్యే గడప గడపకు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి తిరిగి వివిధ పథకాలు, సంక్షేమ కార్యక్రమాల ద్వారా అందిన లబ్ధిని ప్రజలకు వివరిం చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికలకు ముందు వైఎస్ జగన్ 129 హామీలను ఇచ్చారని వాటిలో 123 హామీలను అంటే 95 శాతం హామీలను నెరవేర్చారని తెలిపారు. ఇవికాక హామీలు ఇవ్వకపో యినా ఎన్నో పథకాలు, కార్యక్రమాలను ప్రజలకు అం దించారని తెలిపారు. చంద్రబాబు హయాంలో ఏదైనా ప్రభుత్వ పథకం అందాలంటే జన్మభూమి కమిటీ సిఫా రసు చేయాల్సిందేనన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం లో మహిళలకు పథకాలు, పదవుల్లో ప్రాధాన్యతని చ్చారని పేర్కొన్నారు. సమస్యలపై స్పందన ఎమ్మెల్యే రఘురామిరెడ్డికి ఆయా గ్రామాల ప్రజలు పలు సమ స్యలు తెలియజేశారు. గల్లావాండ్లపల్లె, సోమయాజుల పల్లె గ్రామాల మధ్య ఉన్న వక్కిలేరు వంకపై ఉన్న బ్రిడ్జి దెబ్బతిందని, కొత్త బ్రిడ్జిని నిర్మించాలని రెండు గ్రామాల ప్రజలు కోరగా, కొత్త బ్రిడ్జి నిర్మాణం చేపడు తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కాలనీ పక్కనే ఉన్న వంక పిల్లల పాలిట ప్రమాదకరంగా మారిందని, రక్షణ గోడ నిర్మించాలని కాలనీ వాసులు కోరారు. ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి రక్షణ గోడ కట్టి స్తామని ఎమ్మెల్యే తెలిపారు. శ్మశానానికి వెళ్లే రహదారి అధ్వానంగా ఉందని చెప్పగా సీసీ రోడ్డు, ఇతర అభివృ ద్ధి పనులకు నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి రూ.10 లక్షలు మంజూరు చేస్తామన్నారు. ఈ సంద ర్భంగా వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గల్లా నరసిం హారెడ్డి, ఎంపీటీసీ శీర్ల గంగమ్మ, నాగ రాజు కుటుంబ సభ్యులు, గల్లా రామకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు, మెప్మా సుబ్బారాయుడు కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేని శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. సర్పంచ్ మాచిరెడ్డి శ్రీనివాసులరెడ్డి, స్థానిక నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, మల్లేశ్వరరెడ్డి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు ఏవీ సుబ్బారెడ్డి, కొండా భాస్కర్‌రెడ్డి, బం డి నాగేంద్రప్రసాద్, ఇడగొట్టు శేషు, ఇర్షాద్, గౌస్‌లాజం , బండి నాగేంద్ర బాబు, తహసీల్దార్ అనురాధ, ఎం పీడీఓ కుళ్లాయమ్మ, ఏఓ లక్ష్మీప్రసన్న, ఎంఈఓ పద్మ లత, పీఆర్, ఆర్‌డబ్ల్యూఎస్, ట్రాన్స్‌కో, హౌసింగ్ ఏఈ లు మధుసూదన్, కిరణ్, రామభద్రయ్య, బ్రహ్మానంద రెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వరలక్ష్మి పాల్గొన్నారు.

నమ్మకానికి నిదర్శనం సీఎం జగన్



ప్రజల అభిప్రాయాలను తెలుసుకుంటున్న ఎమ్మెల్సీ గోవిందరెడ్డి, పార్టీ శ్రేణులు

కాశినాయన : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నమ్మకానికి నిదర్శనమని ఎమ్మెల్సీ డీసీ గోవిం దరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని ఇటుగుల్లపాడు గ్రామంలో 'జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నీవే జగన్' కార్యక్రమానికి ఆయన హాజరై గృహసారథులు, సచివాలయ కన్వీ నర్లతో కలిసి ఇంటింటికి పర్యటించారు. ఈ సంద ర్భంగా ఆయన రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. గత టీడీపీ, ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పాలనలో తేడాను ప్రజ లకు వివరించారు. సంక్షేమ పథకాలు కొనసాగాలం టే మళ్ళీ జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతు ఇవ్వాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ మద్దతు దారులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. లిఫ్ట్‌ఇరిగేషన్ ద్వారా ఇటుగుల్లపాడుతో పాటు పలు గ్రామాలకు సాగునీరు అందించేందుకు రూ.20 కోట్ల నిధులు మంజూరు చేయించామని, త్వరలో పనులు మొదలు పెడతారని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు మాజీ వైస్‌చైర్మన్ కె.రమణారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ హనుమం తరెడ్డి, స్థానిక సర్పంచ్ మహాలక్ష్మి, వైఎస్సార్‌సీపీ నాయకులు శేషయ్య, ఆదినారాయణరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సురేష్, బాలయ్య, సుదర్శన్‌రెడ్డి, నరసింహా రెడ్డి, గృహసారథులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటా 'జగనన్నే మా భవిష్యత్తు'కు మద్దతు



మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్‌ను అతికిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధ

గోపవరం : ప్రతి ఇంటా 'జగనన్నే మా భవిష్య త్తు'కు మద్దతు లభిస్తోంది. గత ప్రభుత్వాలతో పోలి స్తే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలోనే తమ కుటుంబా లకు మేలు జరిగిందని, మళ్ళీ మళ్ళీ జగనే సీఎంగా రావాలని ప్రజలు ఎమ్మెల్యే డాక్టర్ సుధ ఎదుట ఆకాంక్షను వ్యక్తపరిచారు. మంగళవారం ఎస్.రామా పురంలో జరుగుతున్న జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి పేదలతో మాట్లాడారు. మీ కుటుంబానికి జగనన్న ప్రభుత్వంలో ఏయే సంక్షేమ పథకాలు అందాయి, వాటిని కొనసాగించాలా, వద్దా, గత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి తేడా ఉందా అని అడిగి తెలుసు కున్నారు. స్పందించిన పేద కుటుంబాల వారు తమకు వైఎస్సార్ భరోసా ద్వారా పింఛన్ అందు తుందని, జగనన్న అమ్మఒడి ద్వారా పిల్లల చదువు కోసం రూ.15 వేలు ఇస్తున్నారని, వైఎస్సార్ ఆసరా ద్వారా డ్వాక్రా రుణాలు మాఫీ అయ్యాయని మహి ళలు సంతోషం వ్యక్తపరిచారు. ఆయా కుటుంబాలు మద్దతు తెలిపిన అనంతరం ఎమ్మెల్యే స్వయంగా వారి ఇళ్ళకు మా నమ్మకం నీవే జగన్ స్టిక్కర్‌ను అం టించారు. వచ్చే ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతు తెలపాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్య క్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మల్లికా ర్జునరెడ్డి, సచివాలయ కన్వీనర్ పుల్లయ్య, పార్టీ నాయకులు గోవిందరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, కొండా రెడ్డి, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలం టీర్లు పాల్గొన్నారు.

గోపవరం : మండలంలోని టి.సండ్రపల్లె సచివా లయం పరిధిలోని మీరబ్దుల్లాయపల్లె, ఎస్. రామాపురం ఎస్సీకాలనీ, ఎస్.రామాపురం గ్రామాల్లో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ సుధ ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు.